మహిళలకు ఉచిత విద్యాశిక్షణ

శ్రీ పునర్వివాహ సహాయక సంఘం కృషి

కర్నూలు, జూన్ 6

కర్నూలు హిందూ శ్రీ పునర్వివాహ సహాయక సంఘం కేంద్ర సంఘం సంక్షేమబోర్డు సహకారంతో శ్రీలకు (20-35 వయస్సు గలవారికి) రెండు సంవత్సరాలలో (1963-64) ఆంధ్ర మెట్రిక్యులేషన్ పరీక్షకు శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించింది. 35 మంది శ్రీలకు ఉచిత భోజన వసతి, వస్త్రాలు, పుస్తకములు ఇవ్వడానికి తలచు విద్యార్థినికి ఛార్జీలకు రు 5-00 లు కూడా యివ్వడానికి అంగీకరించింది.

విద్యార్థినులకు ఇంగ్లీషు భాషాజ్ఞానం 3వ ఫారమువరకు ఉండాలి. జూలై నెల 15 తేదీనుండి తరగతులు (ప్రారంభించబడినవారికి వ్యవస్థాపకులు కార్యదర్శి శ్రీ ఎ ఎస్. దత్తగారు తెలియజేస్తున్నారు. ఇతర వివరాలు చేరదలచినవారు, వారిని కలుసుకొని తెలిసికొనవలెను.

పశువుల మిల్లులో కాన్పునికి ప్రయోగం

విజయవాడ, జూన్ 7

విజయవాడలో రంగిరెడ్డి ఫీలో అప్పుడు, తుంగభద్ర పట్టణంలో మే 27 న ఉదయం 7½ గంటలకు కీసరి ఫారస్ సూర్యకాంతి అనే క్రీనింగ్ చేయబడిన మిల్లు దగ్గరకు పశువు చేరి మధ్యలోనే కాన్పు అయింది. తుంగభద్ర (క్షేమ చిత్రమాన్నగా నమోదిచేయబడింది. కొంచెం కరవ్వు మొంటు అనుకూలత తీసుకొని కలిగా లేదని ఇక్కడ పెట్టడం గారి తుంగభద్ర తేలికే కట్టుకున్న పంపిణీ పశువులు. యజమాని తిమ్మప్ప దాక్షాయణగారికి శ్రీ ఎస్ సత్యనారాయణగారికి అనుకూలత నోటిలో తిరుగు నిర్ణయం ప్రకటించారు. తరువాతి నిర్ణయమూ ఏమో కాని తిమ్మప్ప పశువుపై సూర్యనారాయణ పంపిణీ చేయబడిన అనుభవాన్నిగాని, భోజనంలో గాని తిరుగుబాటు సంబంధము లేదు. చెప్పకుండా పుట్టినా ఇంతకుముందు లేని పద్ధతి పశువులు ఇవ్వడానికి తెలుపు విద్యార్థినికి ఛార్జీలకు రు 5-00 లు కూడా యివ్వడానికి అంగీకరించింది.

నారాయణపురం ఆనకట్టు దుస్థితి: అక్రమ పన్నుల విధానం

తలాతోకలేని నిర్మాణ పద్ధతి

1954 వ సంవత్సరంలో శ్రీ కాటమ రెడ్డిగారు కాంగ్రెసు పక్షపు 6 (పాతకు లలో నారాయణపురం (పాజెక్టు ఒకటి ఈ (పాజెక్టు కింద సాగయ్యే భూములలో అత్యధిక భాగం మెట్టపని నుండి సాధారణ ఏడాదులలోనూ సాగు కాబడుతున్నప్పటికీ యీ (పాజెక్టు వల్లనే రైతులకు నీటిని పన్నులు వసూలు చేయబడుతుందని, మెట్టకిందే అనడం గా సుమారు 5000 ఎకరాలు కనీ ఎకరం కొల్లలు కింద పన్ను మెట్టభూమి మాగాణిగా మారుతుందని పై ఏరియా రైతాంగం ఎంతో ఆశించింది. అనగా ప్రస్తుతం ఆనకట్టు నిర్మాణంలోకన్న సహా యత్నం కూడా అవసరమైనంత రైతాంగం ఉద్యోగాలు గిస్తుంది. నారాయణ పురం ఆనకట్టు నిర్మాణం పూర్తి కావడం వల్ల 1956 లో సంవత్సరం 22,000 ఎకరాలు ఆయకట్టుకు పరిగా నీరు పన్నులు కాబడినందున అటు ఆనకట్టు నియోజకవర్గం, యిటు గతంలో ఆనకట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ గారికి ముఖ్యంగా పరిస్థితులన్నీ తెలియజేయడం కూడా జరిగింది. మొత్తంగా నీటి పన్ను ఆనకట్టు పరిధి యిది. అయినప్పటికీ వాస్తవాన్ని కాదని ప్రభుత్వం ఆయకట్టు రైతాంగం పై విపరీతమైన పన్నులు యాత్రం చేస్తూంది. అందులో పరిధి అనూహ్యమైన అవకతవకలూ యున్నవి.

గత సంవత్సరం డ్యామ్ చేసిన అధిక శిస్తుపట్టం మొత్తంగా అన్యాయంగా వసూలు చేయబడినవి. దీన్ని సరిదిద్దే రైతులకు న్యాయం చేయాలని నారాయణ కమిషనరుగారు ఇచ్చిన తీర్పు అమలు జరగకపోవడం లేదు. తీరా మారిన పన్నులు తెలుగు మొదలు నీటి ఏరియాలకు కలిపి వసూలు చేస్తున్నారు. ఇదివేగ, యధ్యతరగతి రైతాంగం ఇప్పటికే అధిక ధరలతో సతమతమవుతూ పన్నులకు బెదిరిపోవడం పడ్డ దుండంగా వుంది. ఈ అధిక పన్నుల భారాన్ని తట్టుకోలేక రైతులు భూములమ్ముకుని పరిసరాలకు వెళ్ళిపోతున్నారు. అయితే ఆ పరిస్థితి ఎక్కువగా కనిపించడం లేదు. విధిగ్రస్తులు మిగిలిన

మండ్లాయ్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి

మంత్రివర్గ విస్తరణ, కట్టూ - మిశ్రా ముఠా వ్యతిరేకత కారణంగా

భోపాల్, జూన్ 6

మంత్రివర్గ విస్తరణద్వారా తన స్థానాన్ని బలపర్చుకోవడానికి చేసిన ప్రయత్నం ద్వారా మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండాయ్, కిందిరీగల తుట్టెను మూతిమీద కూడ తీసుకొలిగినట్టు తదనంతర పరిస్థితివల్ల తెలుస్తోంది.

రాజకీయాలలో అభిలాషగల వర్గాలలోనేగాక, రాష్ట్రంలోగల సామాన్య ప్రజానీకంలో సైతం శ్రీ మండాయ్ దర్యా అత్యంత తీవ్ర మైన వ్యతిరేకాభిప్రాయాన్ని కలిగించింది.

ఒకవైపు కేంద్ర ప్రభుత్వం విధించిన దారుణమైన పన్నులు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తన బడ్జెట్ ద్వారా మోపిన పన్నుల భారంతో ప్రజలసతమతమవుతున్న పరిస్థితిలో మంత్రివర్గ విస్తరణ జరగడం ప్రభుత్వ వ్యవహారంలో పొదుపుఅత్యవసరపరిస్థితుల నెదుర్కొనడానికి విధుల నేరణ జరగాలని చెప్పే ప్రబోధాన్ని వెక్కిరించినట్లే వుంది. రాష్ట్ర ప్రభుత్వం చివరకు నిత్యజీవితావసరమైన ఆహార ధాన్యాలపై సైతంగా తప్పనులు విధించుటం, పొదుపు మినహాయించి రాష్ట్రంలో దాదాపు 2500 మంది ఉపాధ్యాయులను నిర్దాక్షిణ్యంగా తొలగించడం ఇత్యాది ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజానీకం ఇంకా మరచిపోలేదు. ఈ పరిస్థితులలో అధికారంలో వున్న రాష్ట్రపు కాంగ్రెస్ నాయకులు కేవలం తమ సొంత ప్రయోజనాలు కాపాడుకోవడానికి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం చూస్తూంటేనే.

శ్రీ మండ్లాయ్ ఆర్యసు ప్రతిపక్షాలు పరాజయంగా శ్రీ ప్రసంగాలు ఖండించాయి. ఇది రాష్ట్ర కోశాగారాన్ని బూటి చేయడమేనని అని విమర్శించాయి. ప్రత్యేకంగా ఈ సమస్యపై రాష్ట్రంలోగల కమ్యూనిస్టు, సమసమాజ్ పార్టీ, పి. యస్. పి. హిందూమహాసభ, మంత్రిలైన పార్టీలన్నీ ముక్తకంఠంతో విమర్శిస్తున్నాయి.

మంత్రివర్గ విస్తరణపట్టి తుగుబాటు జార్జలో కే గాక, శాసనసభా కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య తీవ్రమైన అసంతృప్తి రగులుకొంటోంది.

శాసనసభకు శ్రీ డి. పి. మిశ్రా ఎన్నిక కావడంతో, మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో మూడు తరగులు పరస్పర సందుకున్నాయి. ఈ తరగులు మంత్రివర్గ విస్తరణతో తలుపుట పడుతున్నాయి.

మంత్రివర్గ విస్తరణలో పాటు, మంత్రివర్గశాఖల పునర్విభజనం కూడా తిరుగుబాటుదారులు రచ్చకెక్కడంలో ప్రధానాంశంగా ఉంది.

ఇటీవలే శ్రీ కట్టూ - మిశ్రాల మూడో ముఠా మండ్లాయ్ వ్యతిరేకంగా తీవ్రమైన ప్రచారోద్యమం కొనసాగిస్తున్నది. ఈ ముఠాకు చెందిన అగ్రనాయకులు అనేకులు న్యూఢిల్లీ యాత్రలు జరిపి ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య తదితర అగ్రనాయకులకు తమ వ్యతిరేకతను తెలియజేశారు.

ఈ కథా పర్యవసానం యేమిటో జోస్యం చెప్పడం కష్టమే. అయితే ముఖ్యమంత్రి శ్రీ మండాయ్ అనుభవిస్తూన్న సిరత్వానికి పాడు కదలింపన్న విషయం మాత్రం స్పష్టం. (వి. పి. ఏ)

బర్మా నూతన వార్తా సంస్థ

రంగూన్, జూన్ 6

"బర్మా వార్తా సంస్థ" అనే పేరుతో ఒక వార్తా సంస్థను ఏర్పాటు చేస్తామని బర్మా విప్లవకర ప్రభుత్వం నేటి రాత్రి ఒక ప్రకటన చేసింది. త్వరలోనే ఆ వార్తా సంస్థ పనిని ప్రారంభించుతుంది. ఇప్పటి కప్పుడే రష్యాకు చెందిన "టాస్" వార్తా సంస్థతో బర్మా ప్రభుత్వం ఒక ఒడంబడిక కనుకూడ చేసుకొంది.

ప్రస్తుతం రాయిటర్స్, ఏజన్సీ ఫ్రాన్స్ ప్రెస్ వార్తాసంస్థలు బర్మా పత్రికలకు ప్రపంచ వార్తలను అందచేస్తున్నాయి. వార్తలను అందజేసే హక్కును ఈ సంస్థల నుండి త్వరలోనే ప్రభుత్వం పొందుతుంది.

ఇరాన్ అల్లరులలో 86 మంది మృతి

టెహరాన్, జూన్ 6

గత 24 గంటలలోను ఇరాన్‌లో జరిగిన అల్లరుల ఫలితంగా 86 మంది మరణించారు. 150 మంది గాయపడినట్లు నేటి సాయంకాలం విడుదల చేసిన అధికార ప్రకటనలో తెలియజేశారు.

దక్షిణ ఇరాన్‌లోని షిరాజ్‌లో కర్ఫ్యూలు విధించారు. అంతకు ముందు ప్రదర్శకులు ప్రభుత్వ భవనాలు మీద దాడిచేసి కార్లను ధ్వంసం చేశారు.

అదుపులో నున్న నాయకులను అరెస్టు చేసిన కారణంగా యీ ప్రదర్శనలు జరుగుతున్నవి.

మా ప్రవేశ పెడుతున్న భూసంస్కరణలను బట్టి భూస్వాములు, మత నాయకులు పరిషత్ గా వ్యతిరేకిస్తున్నారు. సాయుధ ప్రతిఘటన జరిపేందుకు భూస్వాములు ప్రయత్నిస్తున్నట్టు ప్రభుత్వం విడుదలచేసిన ప్రకటనలో తెలియజేసింది.

పోప్ జాన్‌కు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జూన్ 6

పోప్ జాన్ సారకంగా నేడు ఢిల్లీ సెంట్ కేథడ్రల్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. రాయబారులు, భారత ప్రభుత్వ ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

అన్ని ప్రభుత్వ భవనాలపైన జాతీయ జండాలను సగంవరకు దించారు.

భారత్ నుండి తరలి వెళ్లిన చైనీయులు

హాంకాంగ్, జూన్ 6

భారతదేశంనుండి పంపించివేయబడ్డ చైనీయుల రెండో జట్టు నేడు దక్షిణ చైనాలోని ఇంకియాంగ్ కు చేరుకొన్నదని రేడియో కాంటన్ తెలిపింది.

ఈజట్టులో ఆసియాదేశాలకు చెందిన పురుషులు ఉన్నారు.

వారిని తీసుకొని వెళ్ళిన చైనా నౌక మే 26 వ తేదీన మద్రాసులో బయలు దేరింది.

భారతదేశంలో డిటెయిన్ చేయబడివున్న చైనీయులను తీసుకొని వెళ్ళడానికి చైనా ప్రభుత్వం ఈ నౌకను పంపించింది.

నూటికినూరుపాళ్లు ఉత్తీర్ణులు

మరొక హైస్కూలులో

అక్కి నేని సుంటపాలెం, జూన్ 7

గుంటూరుజిల్లా అక్కి నేని సుంటపాలెంలోని శ్రీ మాదినేని రామయ్య జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు యీ సంవత్సరం స్కూల్ ఫైనల్ పరీక్షల్లో నూటికి నూరు మంది ఉత్తీర్ణులయ్యారు.

జన్నారెడ్డి దేశముఖ్ దౌర్జన్య చర్యలు

సూర్యాపేట, జూన్ 6

జన్నారెడ్డి దేశముఖ్ ఈనెల 2 వ తేదీన సూర్యాపేట తాలూకా తిప్పకుంట్లలో కమ్యూనిస్టు పార్టీ సభ జరగనున్నదనగా కార్మికులు వందలకొద్దీ అనుచరులతో వచ్చి దాడిచేసి దౌర్జన్యం చేశాడు. ఆ దాడిని నిర్బంధించి తిప్పకొని వెళ్ళి వారిని బెదిరించి పంపివేశారు. ఇక్కడ శాంతి భద్రతల రక్షణ ప్రభుత్వం చేతుల్లో లేదు. (వి. వి.)

భారత ఐక్యఆరబ్ రిపబ్లిక్‌ల మధ్య స్నేహం

అత్యంత విలువైనదని కబీర్

కైరో, జూన్ 6

శాస్త్రీయ రంగాలలో భారతదేశం ఐక్య ఆరబ్ రిపబ్లిక్‌ల మధ్య సహకారం విస్తృతమవ వలసిన అవసరం ఎంతో ఉందని కేంద్ర సంస్కృతి శాస్త్రీయ పరిశోధనా శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నేడిక్కడ అన్నారు.

అటువంటి సహకారం ప్రపంచ శాంతికి అనుకూలంగా ప్రపంచ సమస్యల మీద సమిష్టి అభిప్రాయ సమన్వయానికి దోహదపడుతుందని ఆయన అన్నారు.

హుమయూన్ కబీర్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ భారత నెహ్రూ అన్నట్టు పాజర్ల మధ్య పెంపొందుతున్న స్నేహాన్ని ఉద్దేశించారు ఉభయ నాయకుల మధ్య సహకారం మైత్రి పరిపక్వత మీద సత్సంబంధాలు కలగచేస్తుందని కూడ కబీర్ అన్నారు.

భారతదేశానికి పశ్చిమ రాజ్యాల రుణం

పరాశిక మూడోసంవత్సరాంతానికి 91 కోట్ల డాలర్లు ఇవ్వాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6

భారతదేశ తృతీయ ప్రణాళిక తృతీయ సంవత్సరానికి 125 కోట్ల డాలర్లు అవసరమని అయితే భారత సహాయక క్లబ్ పేరిట అమెరికా, బ్రిటన్, తదితర పశ్చిమ దేశాలు 91 కోట్ల 48 లక్షల డాలర్లు మాత్రమే యివ్వడానికి నిశ్చయించాయి. అమెరికా తన సహాయాన్ని నిరుటివిడ 6 కోట్ల డాలరు కోత పెట్టింది పశ్చిమ యూరప్ రాజ్యాలు మరింత స్వల్ప మొత్తాలు యిచ్చాయి.

భారత సహాయక క్లబ్ దేశాలు 1961-62 లో 129 కోట్ల 50 లక్షల డాలర్లు, 1962 63 లో 107 కోట్ల డాలర్లు యిచ్చాయి నానాటికి తీసికట్టు అన్నట్టుగా 1963 64 లో 91 కోట్ల డాలర్లు మాత్రమే యివ్వ నిశ్చయించాయి.

భారతదేశ యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని మిగిలిన 88 కోట్ల 50 లక్షల డాలర్లనుకూడా యివ్వడానికి వాషింగ్టన్‌లో, పశ్చిమయూరోపులో సహకారాన్ని పరిశీలిస్తామని "భారత సహాయక క్లబ్" దేశాలు కన్సార్టియం తుదముత్రగా చెప్పాయి.

గత సంవత్సరం అమెరికా 48 కోట్ల 50 లక్షల డాలర్లు యిచ్చింది. కాని ఈ సంవత్సరం 81 కోట్ల 50 లక్షల మాత్రమే యిస్తుందట.

బ్రిటన్ గతసంవత్సరం ఇచ్చినట్టే ఈ సంవత్సరం కూడా 8 కోట్ల 40 లక్షల డాలర్లు యిస్తుంది. ఆస్ట్రేలియా, కెనడా ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, జపాన్‌లు గత సంవత్సరంకంటే తక్కువగా యిస్తున్నాయి. జపాన్ 8 కోట్ల 50 లక్షల డాలర్లు నిస్తాను యిచ్చింది. ఈ సంవత్సరం 6 కోట్ల డాలర్లకు హెచ్చించింది.

ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి నిధి సంస్థలు తమ సహాయాన్ని 2 కోట్ల మేరకు అధికంగా పెంచాయి.

అమెరికా ఒకవైపున గత సంవత్సరంకంటే ఆరుకోట్ల డాలర్లు మేరకు తగ్గించగా, అమెరికా ప్రతిపాదిత సహాయక క్లబ్ బాణీ పశ్చిమదేశాలలో సూచనగా మారి ప్రభుత్వం సహాయం 45 కోటు డాలర్లకు ఉత్తరోత్తరా పెంచబడవచ్చునని సూచించాయి.

"భారతదేశం యిచ్చేరణం భారతదేశ ప్రాథమికమే" అని నిర్ణయించడం కూడా అట్టి సహాయం యిచ్చినట్టయితే యింత్రత్ర విదేశాలు, ముఖ్య సమస్యలు మరింత ఎక్కువగా దిగుమతి చేసుకోడానికి, అవసరంగా వాణిజ్యాభివృద్ధి చేసుకోడానికి ఉపకరిస్తుందని అంటున్నారు.

ఈ సహాయాన్ని వినియోగించుకునే సమస్యపై ఆయా దేశాలలో భారతదేశం చేసిన సంప్రదింపులు జరుగుతుంది. సహాయక క్లబ్ సహాయంలో ఎక్కువ భాగంగా విదేశీ యిచ్చినట్టయితే యిప్పుడు మరి కుదిరించబడిన దిగుమతి విధానాన్ని కొంత సడలించవలసి వస్తుందని యిక్కడ అనుకుంటున్నారు.

కార్మికులకు ఉత్పత్తి బోనస్ ఇవ్వాలి

జాతీయ ఉత్పాదక సమితి సమావేశంలో కేంద్ర ఉపమంత్రి సూచన

బెంగుళూరు, జూన్ 6

జాతీయ అత్యవసరపరిస్థితి ప్రకటించిన మొదటి నెలలలో కార్మికులు చూపిన మహోత్సాహంవల్ల పారిశ్రామిక విపణివలు తగ్గి ఉత్పత్తి పెరిగినప్పటికీ, ఉత్పాదక శక్తి పెరగలేదు, ఈ విషయంలో కార్మికులను ప్రోత్సహించడానికి, వారి సహకారాన్ని పొందడానికి ఉత్పాదక బోనస్ ఇవ్వాలి, ఉత్పత్తి పెంపులు వల్ల వచ్చే లాభాలలో వారికి వాటా ఇవ్వాలని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ నేడిక్కడ జరిగిన ఉత్పాదక సమితి సమావేశంలో సూచించారు అన్నారు.

ఉత్పత్తి పెంచడంలోనే ఉత్పత్తి పెంపుదల మాత్రమేగాక తక్కువ కృషిలో ఎక్కువ ఉత్పత్తి చేయడం ఆధారంగా పారిశ్రామికాన్ని పెంచడం అవసరమన్నారు.

కార్మికులకు సాంకేతిక, సాధారణ విద్యా శిక్షణనూ విస్తృతంగా యివ్వాలని శ్రీ పట్టాభిరామన్ సూచించారు.

జాతీయ అత్యవసర పరిస్థితిలో ఉత్పత్తి హెచ్చిస్తున్నారే ఉత్సాహకత హెచ్చలేదు, ఇందుకుగల అడ్డంకులు పరిశీలించాలని అన్నారు.

అమెరికా. బ్రిటన్. కెనడాల సైనికసాయం

నెహ్రూకు టి. టి. కె వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6

ఆర్థిక, రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు కలసి సంభాషణలు జరిపారు.

అమెరికా, కెనడా, బ్రిటన్‌లతో సైనికసహాయాన్ని గురించి తాను జరిపిన సంభాషణల వివరాలను శ్రీ కృష్ణమాచారి శ్రీ నెహ్రూకు వివరించారు.

పి.యస్.పి జాతీయ కార్యవర్గ సమావేశం ప్రారంభం

శ్రీ అశోక మెహతా అధ్యక్షతన

భోపాల్, జూన్ 6

శనివారం నుండి ఇక్కడ జరగబోయే ప్రజాసోషలిస్టు పార్టీ మహాసభ సందర్భంగా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం నేడు శ్రీ అశోక మెహతా అధ్యక్షతన జరుగ ప్రారంభమయింది.

జాతీయ మహాసభ ముందు వాలుగు రోజులు జరుగుతుంది.

ఉత్తరప్రదేశ్-మధ్యప్రదేశ్ నీటిపంపక వివాదం

పరిష్కరించడానికి ప్రధాని నెహ్రూ జోక్యం

భోపాల్, జూన్ 7

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలమధ్య రిహాండ్, మాతాతిఇడాముల నీటి పంపకంపై వచ్చిన వివాదాన్ని పరిష్కరించడానికి ప్రధాని నెహ్రూ స్వయంగా పూనుకొంటున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

శ్రీ నెహ్రూ ఇటీవల ఈ సందర్భంగా ఈ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసినట్లుగా తెలుస్తోంది. ఈ సమస్య పెద్దది కనుక వారి మధ్య వివిధస్థాయిలలో సుదీర్ఘమైన చర్చలు జరిగినప్పటికీ, ఈ సమస్య పరిష్కారానికి జాప్యమవుతుందనుకు ప్రధాని ఆశ్చర్యం కలుగుచున్నట్లుగా కూడా తెలుస్తోంది. ఈ సమస్యపై జరడాలకు తావులేకుండా, పరస్పర సద్భావాలు లేకపోవడమన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారట.

ఇటీవల మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండాయ్ న్యూఢిల్లీకి వెళ్ళినప్పుడు, ఆయన ప్రధాని నెహ్రూతో ఈ వివాదంపై చర్చించిన విషయం ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవడం అవసరం. రిహాండ్ డామ్ నుండి 14.5 లక్షల మేరకు నీరు త్రాగుకు నీటికోసం కాలువ ద్వారా తరలించడానికి శ్రీ మండాయ్ సంకల్పించారు. అయితే ఇరు రాష్ట్రాలవారి సమస్య అనాదిగా ఎన్నో వత్తిళ్ళకు మధ్య ప్రదేశ్‌కు సంబంధించి ఇవ్వాలనే విషయం మీద చర్చించేటట్టు -

అమెరికా, బ్రిటన్, కెనడాల సైనికసాయం

నెహ్రూకు టి. టి. కె వివరణ

న్యూఢిల్లీ, జూన్ 6

ఆర్థిక, రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో కలసి సంభాషణలు జరిపారు.

అమెరికా, కెనడా, బ్రిటన్‌లతో సైనికసహాయాన్ని గురించి తాను జరిపిన సంభాషణల వివరాలను శ్రీ కృష్ణమాచారి శ్రీ నెహ్రూకు వివరించారు.

రాష్ట్రపతి ఎనుక ఖండాంతర రాకెట్ ప్రయోగం

శ్రీహరికోట, జూన్ 6

రాష్ట్రపతి రాధాకృష్ణన్ శ్రీహరికోట పిలవల్ల నుండి ఇక్కడకు వచ్చి ఖండాంతర రాకెట్ ప్రయోగాన్ని పరిశీలించారు.

ఆ రాకెట్ రకేలమైన ప్రయోగం చేసి గమ్యస్థానాన్ని చేరుకోవడం కూడ డాక్టర్ రాధాకృష్ణన్ చూశారు.

ఆ తరువాత రాష్ట్రపతి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆ ప్రయోగం "అద్భుత దృశ్యము"ని వర్ణించారు.

వైమానిక రాకెట్ ప్రయోగ కేంద్ర ప్రాంతంలోని ఆయన నేటి రాత్రంతా గడుపుతారు.

కెనడాలో అమెరికా అణు కేంద్రాలు

వ్రాతపూర్వక మైన ఒప్పందం లేదని కెనడా ప్రధాని

అట్టావా, జూన్ 6

కెనడా తన భూభాగంపై అమెరికా ఆధ్వర్యంలోనున్న కేంద్రాలను నిర్మించేటందుకు వ్రాతపూర్వకంగా ఒప్పందం చేసుకోవడం ప్రభుత్వం కోరుకోలేదు, కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ నిన్న పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

అయితే, గతంలో డీఫెన్స్ మినిస్టర్ ప్రధానిగా వుండిన ప్రభుత్వం, కెనడాలో అమెరికన్ మిసైల్స్ అణ్వాయుధాల విస్ఫోటన నియంత్రణ అమరుపరిచడానికి అనుమతించినట్టుగా యుండుటకు ఆమోదించిందే అర్థమవుతున్నదని ఆయన అన్నారు.

స్వర్ణకారుల పిల్లలకు గోవాలో సదుపాయం

స్కూలు ఫీజు మినహాయింపు

పాంజిమ్, జూన్ 6

యేడాదికి 1200 రూపాయలకు లోపు ఆదాయంవున్న స్వర్ణకారుల పిల్లలకు స్కూలు ఫీజు చెల్లించవలసిన అవసరం లేకుండా మినహాయింపునుగా గోవా ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

బడ్జెట్ సమావేశాలకు పనులకల్పనకుగాను ఇతరత్ర గోవా ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు తీసుకొన్నది.

కార్మికులకు స్వర్ణకారులకు అప్పులిచ్చి వడ్డీ వసూలుచేయడం, పరిశ్రమలు నెలకొల్పుటలో కేంద్రమే స్వర్ణకారులకు సహకారాన్ని సంఘాలను స్థాపించడం, స్వర్ణకారుల పారిశ్రామిక సహకార సంస్థలకు ప్రోత్సాహించడం మొదలగునవి కార్యక్రమాలు గోవా ప్రభుత్వం యింత వరకూ తీసుకొన్నది.

14 కర్మాల బంగారం ఆభరణాలను తయారు చేసేందుకు స్వర్ణకారులకు తగు శిక్షణనిచ్చే విధంగా కూడా ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఉపాధ్యాయులకు తగిన జీత భత్యాలివ్వటం అవసరం

ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్య డిమాండు

న్యూఢిల్లీ, జూన్ 6

ఉపాధ్యాయ వృత్తికి అత్యంత మేధావులైనవారు ఆకర్షించబడడానికి వీలుగా, వారికి ఉన్నత జీవన ప్రమాణాన్ని గ్యారంటీచేసి జీతభత్యాలను చెల్లించాలని ఇక్కడ ఎనిమిది రోజులుగా సమావేశమవుతున్న ఉపాధ్యాయ సంస్థల ప్రపంచ సమాఖ్య సమావేశం డిమాండ్ చేసింది.

ఉపాధ్యాయవృత్తిలో ప్రవేశించే వారికి ఉన్నతమైన విద్యార్థులు వుండాలంటే వారికుండే ఆర్థికపరిస్థితిలో మార్పు వుండాలని ఆ తీర్మానంలో కోరారు.

ప్రపంచ సమాఖ్య ఉపాధ్యక్షులైన శ్రీ సుబ్. పటనాయక్ సమావేశాలకు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయవృత్తిలో ప్రవేశించే వారికి ఉన్నతమైన విద్యార్థులు వుండాలంటే వారికుండే ఆర్థికపరిస్థితిలో మార్పు వుండాలని ఆ తీర్మానంలో కోరారు.

ప్రపంచ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా పని చేయుచున్నవారిలో సుమారు సగం మంది విద్యను అసంతృప్తికరంగా నుండి, కనీసం రెండేళ్లపాటు సంబంధిత విద్య అభ్యసించాలని ఈ సమావేశం వారు సోవియట్ సంస్థకు సిఫార్సు చేశారు.

అలాగే ప్రపంచంలో ఉపాధ్యాయవృత్తిలో పనిచేయు యూనిఫైడ్ డిగ్రీని కలిగివుండి కనీసం ఒక సంవత్సరంపాటు ఉపాధ్యాయ వృత్తి విద్యనభ్యసించవలసి వుంటుంది.

ఉపాధ్యాయులు పేతనాల స్కేళ్లు, ఉద్యోగభద్రత, ప్రొబేషన్ ప్రమోషన్, అలవెన్సులు, రిటైర్ అయిన తరవాత పింఛను, పెన్షనులు, భీమా, ఆరోగ్యభీమా, గృహసదుపాయి, వారి విద్యలకు ఉచిత విద్య వగైరా సౌకర్యాలను కల్పించాలని తీర్మానంలో కోరారు.

భారత్-చైనా ఆరోపణ

చైనా సిక్కిం సరిహద్దును ఉల్లంఘించారని

పెకింగ్, జూన్ 6

భారత సైన్యాలు, తమ సరిహద్దుభాగంలోనికి జొరబడి వచ్చాయంటూ చైనా ప్రభుత్వ విదేశాంగశాఖ ఒక అధికారిక లేఖను, నిన్న భారత ప్రభుత్వానికి పంపినట్లు వార్తలు వచ్చినట్లు వార్తా సంస్థ ప్రకటించింది.

భారతీయ సైన్యాలు నాథూలా కనుమను దాటి వచ్చాయని, తాము జొరబడిన చైనా భూభాగంలోనికి స్వల్పమైన సైనిక నిర్మాణాలుకూడా గావించాయని యీ లేఖలో ఆరోపించారు.

ఈ ఆక్రమణను వ్యవస్థితమైనదిగా, నిర్మాణాలను తొలగించాలని యీ లేఖలో కోరారు. భారత ప్రభుత్వం తమ యీ ఆరోపణను ఖండించి ప్రాముఖ్యం వహిస్తుంది.

"తమకు ప్రధాన లక్ష్యాలు సరిహద్దుల అభివృద్ధి, గొప్ప పురాతనమైన కనుక పథకాలను అన్ని విధాలా పరిశీలించడం అవసరమని భారతదేశం ఎప్పుడో చేసుకున్న సమన్వయ తత్వాన్ని లేకుండా పనులను యథేచ్ఛగా చేయకుండా ఉండడం అవసరమని పరిశీలన జరిపి పాలకులు తమకు సలహా యిచ్చారు" అని ఈ లేఖలో రాసింది.

సహాయక క్లబ్ భారతదేశానికి ఇవ్వదలచుకున్న 91 కోట్ల యూరోపియన్ డాలర్లు, భారత దేశం కోరిన దానికన్నా తక్కువ అని ఆ పత్రిక తెలిపింది. అయితే, క్లిష్ట పరిస్థితులలో ఇచ్చిన సహాయం కూడా గొప్పదేనని అంటున్నారు.

భారత దేశానికి సహాయంపట్ల 'టైమ్స్' వ్యాఖ్య

లండన్, జూన్ 6

భారతదేశానికి, తదితర దేశాలకు విదేశాల సహాయం కొనసాగాలంటే, సహాయానికి మరకుల విషయంలో కొన్ని మార్పులకు సిద్ధపడవలసి ఉంటుందని, లండన్ 'టైమ్స్' పత్రిక ఈనాడు రాసింది.

భారతదేశ సహాయక క్లబ్ సమావేశ ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, 'టైమ్స్' ఇలా అన్నది.

"సహాయం అవసరమున్న దేశాలు భరించ శక్యంకాని రుణ భారాన్ని ఇక స్వీకరించలేని స్థితికి వచ్చాయన్న విషయాన్ని పశ్చిమదేశాలు తొలిసారిగా ఉద్ఘాటించుకుంటున్నట్టు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల ఏర్పాటే దీనికి నిదర్శనం.

"సహాయం ఉద్దేశాలేమి అని విషయం దీంతో ప్రత్యేకంగా ముఖ్యంగా పశ్చిమ దేశాలు యిచ్చిన సహాయం భారత దేశం కూడా, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఆకర్షణ కలిగించే విధంగా ఉండాలని ఆశించినట్టు కనిపిస్తున్నది. ఏవి ప్రధానం అనే విషయం మరుగుపడుతున్నది.

కూబాతో విమాన యానపునరుద్ధరణ

అమెరికా ఉత్తర్వు

వాషింగ్టన్, జూన్ 6

అమెరికా నుండి దక్షిణ అమెరికా దేశాలకుగల విమాన రాకపోకల మార్గాన్ని క్యూబా మీదుగా తిరిగి ప్రారంభించ వలసిందిగా విమాన కంపెనీలకు అమెరికా విదేశాంగ శాఖ నేడు తెలియజేసింది.

గత ఆదివారాలలోనే క్యూబా సంక్షోభ సమయంలో క్యూబా భూభాగంమీద విమానాలు ఎగరరాదని నిషేధించారు. తిరిగివస్తున్న ఆ నిర్ణయాన్ని మార్చుకున్నారు.

స్కూల్ ఫైనల్ ఫలితాల్లో సవరణ

విజయవాడ, జూన్ 7

స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాల్లో 18505 నెంబరుకు బదులుగా 18501 అని పొరబాటున పడింది. పాఠకులు సరిచేసి చదువుగలరు ప్రార్థన.

విద్యావనంలో మెట్రిక్ తరగతులు

జూనియర్, సబ్ జూనియర్ తరగతులకు, మరియు 6 సంవత్సరముల దగ్గరనుండి బాల బాలికలకు, మాంటెస్సోరీ పద్ధతిలో యోగ్యులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడుచున్నది.

(పాఠశాలనుండి ప్రవేశ, మరియు పంపిట్స్ పై) రెంగ్‌తరకు హిందీ తరగతులు నూతన వున్నవి.

ఇక్కడి హాస్టలు వసతులు కలవు. పిల్లలకు ప్రత్యేక జాగ్రత్త తీసుకోబడును.

కరపత్రి,

విద్యావనం పబ్లిక్ స్కూలు,

పామర్రుపోస్టు - కృష్ణా

విజయవాడ మున్సిపాలిటీ టెండరు నోటీసు

దిగువ తెలుపబడిన పనికి నిర్ణీత ఫారములో సీలు చేసిన టెండర్లు 8-7-63 సాయంత్రం 3 గంటలలోపు కమీషనర్ గారికి చేరునట్లు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు మున్సిపల్ ఆఫీసులో కమీషనర్ గారి చే టెండర్లు తెరవబడును. ఏదైనా టెండరును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు మాకు సర్వ హక్కులు కలవు. దిగువ తెలుపబడిన ఖరీదు మున్సిపల్ ట్రెజరీలో చలాన తీసి 8-7-63 సాయంత్రం 3 గంటలవరకు టెండరు ఫారములు పొందవచ్చును. మున్సిపల్ ఇంజనీయరింగ్ ఆఫీసు ఎదిటేయు పేజీలలో టెండరు డాక్యుమెంట్లు చూడవచ్చును.

పనిపేరు: హోల్ సేల్ క్లాత్ మార్కెట్ కట్టుట.

ఎస్టిమేటు మొత్తం	రు 14,23,000
టెండరు డిపాజిట్	రు 35,600
తరువాత డిపాజిట్	రు 35,600
టెండరు ఫారము ఖరీదు	రు 50/-

(సం.) మహ్మద్ బషీర్ అహ్మద్,
కమీషనర్.
తి 4.6.63

సంబూరు పంచాయతీ టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, గుంటూరు తాలూకా సంబూరు పంచాయతీలోగల యీ క్రింద చూపబడిన పనులు చేయుటకు, మరియు సామానులు సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు 17-6-63 తేదీ సాయంత్రం 4 గంటల వరకు సంబూరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి దగ్గిర లేదా అధికారము పొందినవారి దగ్గిర తీసుకొనబడి అదే తేదీ టెండర్లు సమక్షమున 4.30 గంటలకు టెండర్లు తెరవబడును. దరఖాస్తులు చెల్లించని టెండర్లు అంగీకరింపబడవు. ఇతర వివరములు యీ ఆఫీసులోనికి తెలుసుకొనవలసినది.

క్రమ సం.	వివరము	ఎస్టిమేటు	డిపాజిట్టు
1.	7వ వార్డులో కొండా చెట్టునుండి మంగలి బావివరకు రోడ్డు నిర్మాణం చేయుట.	రు. 680/-	రు. 80/-
2.	పాత్రికి బుర్రుత్తు యింటినుండి తిమ్మయ్య గారి తోటేశ్వరరావు యింటివరకు మెటల్ రోడ్డు వేయుట.	రు. 1050/-	రు. 50/-
3.	నాగారపుముడుసుండ సుద్దపల్లి వెంకయ్య యింటివరకు మెటల్ రోడ్డు వేయుట	రు. 1200/-	రు. 60/-
4.	1963-64 సంవత్సరానికి స్ట్రీట్ లైట్ సామానుల సప్లయి చేయుట	—	రు. 30/-
5.	1963-64 సంవత్సరానికి లైటింగు సామానుల సప్లయి చేయుట.	—	రు. 20/-

సంబూరు,
6-6-63

(సం.) సయ్యద్ అమీన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - సంబూరు పంచాయతీ.

'వస్తుతః త్రాగడమే శిక్షార్హం కాదు'

కేరళ బస్సు ప్రమాదాన్ని విచారించిన జడ్జి అభిప్రాయం

తిరువనంతపురం, జూన్ 7

త్రిచూర్ వద్ద రెండేండ్ల క్రితం జరిగిన బస్సు ప్రమాదాన్ని గురించి విచారించిన జిల్లాజడ్జి, ఈ ప్రమాదానికి డ్రైవర్ త్రాగి వుండటం కారణమని తన నివేదికలో కెల్లడించారు.

ఈ ప్రమాదంలో 26 మంది ప్రయాణీకులు మరణించారు.

విచారణీయాంశంగా తనకు నివేదించిన త్రాగుడు సమస్యను ప్రస్తావించి, విచారణకర్త, వస్తుతః త్రాగుడు శిక్షార్హంగా పరిగణించవలసిందే అన్నారు. త్రాగినంత మాత్రానే బస్సు నడిపే వ్యక్తికి ఆపని సాధ్యం గాకుండా పోతుందని చెప్పలేమనీ అన్నారు. అయితే ఆ వ్యక్తి చాలా హెచ్చుగా త్రాగి ఎదుటనున్న ప్రమాదాన్ని గుర్తించలేక పోయి నప్పుడు, ఆ ప్రమాదాన్ని తప్పించ వలిసిన బాధ్యత అతనిలో లోపించి నప్పుడు మాత్రమే అతడు బస్సునడుపడం ప్రమాదకరంగా పరిణమిస్తుందని ఆయన అన్నారు.

బస్సులవంటి వాహనాల్ని నడిపే డ్రైవర్లు త్రాగి వుండటాన్ని శిక్షార్హంగా పరిగణించడం సాధ్యపడదని నూడా ఆయన అన్నారు.

త్రిచూర్ ఘటనను ప్రత్యేకంగా ప్రస్తావించి యీ సందర్భంలో డ్రైవర్ అసావధానత, దుడుకుతనం మాత్రమే ప్రమాదానికి కారణమని జడ్జి నిర్ణయించారు.

ట్రయినింగ్

S. S. L. C. పాస్ (రీ) ఫెయిల్ విద్యార్థి, విద్యారినులకు, టెలిగ్రఫిస్టులుగను సిగ్నలర్సుగను. అసిస్టెంటు స్టేషను మాష్టర్లుగను & టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రయినింగ్ యివ్వబడును.

పూర్తివివరములకు 25 N. P. పంపవలెను.

A. T. & W. T. College
Pothurivari Thota - Guntur - 1

నోటిఫికేషన్

టెనిక్ ట్రైనింగ్ స్కూలు ఫర్ వుమెన్, బేగంపేట, హైద్రాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో దిగువ తెలియపర్చబడిన ట్రైనింగ్ కోర్సులలో ప్రవేశమునకు తెలంగాణా ఏరియాలో నివాసితులైన స్త్రీ అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ – 2 సంవత్సరముల కోర్సు:

(100 సీట్లు :— తెలుగు 50 సీట్లు - ఉర్దూ 50 సీట్లు)

అభ్యర్థిని హెచ్. యస్. సి, హెచ్. యస్. సి (ఒల్డ్) లేక యస్. యస్. యల్. సి ప్యాసై యుండాలి. లేదా దానికి సమానమైన పరీక్షలో కెండిడేట్ దశాయే ప్యాసైనవారు లేదా పబ్లిక్ సర్వీసు కమిషనులో ప్రవేశమునకు అర్హులై యుండాలి.

బోధన ఇంగ్లీషు మరియు ఉర్దూ మీడియంలో జరుగును.

2. హయ్యర్ ఎలిమెంటరీ (గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ - 2 సంవత్సరముల కోర్సు

(50 సీట్లు తెలుగు మీడియమునకు మాత్రమే)

ఈ కోర్సునకు కావలసిన కనిష్ఠ విద్యార్హతలు: మిడిల్ లేక కనిష్ఠ తరగతి (పాత 7 వ క్లాస్ లేక III ఫారం) ప్యాసవుండాలి. బోధన తెలుగు మీడియంలో మాత్రమే. తెలుగు మీడియం లేకుండా ట్రైనింగ్ కోర్సునకు వెళ్ళే అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవలెను.

3. వయస్సు: 1-7-1963 నాటికి 25 సంవత్సరములు మించకుండా 15 సంవత్సరములు పూర్తి అయిన అభ్యర్థినులు మాత్రమే పైన్నా పేర్కొన్న కోర్సులలో ప్రవేశమునకు అర్హులు. అయితే అభ్యర్థినులు షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు జాతి, మరియు షెడ్యూల్డు తరగతికి చెందినవారైతే, వారికి వయస్సు పరిమితి 5 సంవత్సరములు సడలింపబడును.

4. హాస్టలు: హాస్టలులో తప్పనిసరిగా వుండవలయును.

5. స్టయిపండ్: సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ మరియు ఎలిమెంటరీ (గ్రేడ్‌లలో ప్రతి పెక్షకోలను సెలక్టుకాబడిన (85) అభ్యర్థినులకు ట్రైనింగ్ కాలములో వారి యోగ్యతల ప్రాతిపదికగా నెలకు 11 రు. 85/- లు, రు. 80/- లు స్టయిపండ్ ఇవ్వబడును. మిగతా (15) సెలక్టుకాబడిన అభ్యర్థినులకు స్టయిపండు లేకుండా ట్రైనింగ్ యివ్వబడును.

6. సెలక్టుకాబడిన అభ్యర్థినులు, వారి ట్రైనింగ్ పూర్తి అయిన పిదప ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో 5 సంవత్సరములు జిల్లాలో పనిచేయవలసిన, అగ్రిమెంటు, మరియు సెక్యూరిటీ బాండ్లు (వారి యిద్దరులు సంతకాలు) వారి యిద్దరినో వారి ట్రైనింగ్ కాలములో యివ్వబడిన స్టయిపండు మ్యూనిటీ యిచ్చినవారినుండి తిరిగి రాబట్టబడును.

7. ట్రైనింగ్ కోర్సులలో ప్రవేశమునకు దిగువ తెలియపర్చిన విధములో క్రింద నీయబడిన పత్రములు జతపరచి 15-6-63 సాయంత్రం 5 గంటలలోపు దిగువ సంతకం చేసిన వారికి చేరునట్లు దరఖాస్తులు పంపవలయును.

(a) అర్హతలు
(b) నివాసము
(c) మార్కుల లిస్టు
(d) కమ్యూనిటీ సర్టిఫికేట్
(e) కాండక్టు
(f) హెల్త్ మరియు ఫిజికల్ ఫిట్‌నెస్

తెలియపర్చబడిన తేదీ పైన తర్వాత చేసిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

ట్రైనింగ్‌కు దరఖాస్తులు పెట్టు అభ్యర్థినులు బి. టి. యస్. పైరతాబాద్, హైద్రాబాద్‌లో ది 20-6-1963 ఉదయం 11 గంటలకు తమ స్వంత ఖర్చులతో ఇంటర్వ్యూకు హాజరుకావలయును. ఈ విషయంలో అభ్యర్థినులకు ప్రత్యేక నూచన యివ్వబడదు.

ఎన్నిక చేయబడిన అభ్యర్థినులు, మెడిసినియస్ ఫీజు, కాషన్ డిపాజిట్, మెస్ అడ్వాన్సు ప్రవేశ కాలములో కట్టవలయును. వివరములు బి. టి. యస్, పైరతాబాద్, హైదరాబాద్-4 వారి ఆఫీసునుండి పొందవచ్చును.

కె అహ్మద్ పాషా (ప్రిన్సిపాల్)
గవర్నమెంటు బేసిక్ ట్రైనింగ్ స్కూలు
పైరతాబాద్, హైదరాబాద్ 4 ది 1-6-63

దరఖాస్తు ఫారమునమూనా

కోర్సు యొక్క పేరు ... ...
1 అభ్యర్థిని పేరు విడి (అక్షరాలలో) ... ...
2 తండ్రిలేక సంరక్షకుని పేరు ... ...
3. తండ్రిలేక సంరక్షకుని వృత్తి ... ...
మరియు నెల రాబడి ... ...
4. విద్యార్థిని అర్హత ... ...
5. తెలిసిన భాష ... ...
6. పుట్టిన తేదీ ... ...
7 ది 1-7 1963 నాటికి వయస్సు ... ...
8 జన్మస్థానము మరియు జిల్లా ... ...
9 కులము మరియు మతము ... ...
10. వివాహితులా లేక అవివాహితులా ... ...
11. ఏ మీడియం ద్వారా ... ...
... ... ట్రైనింగ్‌కు వెళ్లుటకు ఆమె యిష్టపడును)
12. స్టయిపండు లేకుండా ట్రైనింగ్‌కు కట్టుటకు ఆమె సిద్ధముగా నున్నదా ... ...
13. జిల్లాలలో పనిచేయుటకు యిష్టమేనా ... ...
14 ప్రస్తుత అడ్రసు ... ...

తేదీ.....1963
జతపరచబడిన కాగితములు: అభ్యర్థిని సంతకం

శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు కార్పొరేషన్‌లో వుండనవసరంలేదు

వివిధనగరాల కమిషనర్ల అభిప్రాయం

హైదరాబాద్, జూన్ 7

నగర నియోజకవర్గాలనుండి ఎన్నికయిన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులను కార్పొరేషన్‌కు ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా పరిగణించ నవసరం లేదని, వివిధ రాజధాని నగరాల మునిసిపల్ కమిషనర్లు హైదరాబాద్ నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు యీవారం సలహాయిచ్చారు.

ఈ విషయంపై బొంబాయి, మద్రాసు ఢిల్లీ, నాగపూర్, తిరువనంతపురం, మొదలయిన నగరాల కార్పొరేషన్లలో యెలా వ్యవహరిస్తున్నారో తెలుపుకొన వలసిందిగా, కార్పొరేషన్ కోరినకోరిక ననుసరించి, హైదరాబాద్ కార్పొరేషన్ కమిషనర్ ఈ అభిప్రాయాన్ని సేకరించారు.

నగర నియోజకవర్గాల నుండి ఎన్నికయిన కొందరు శాసన సభ, పార్లమెంటు సభ్యులు తమను కార్పొరేషన్ ఎక్స్-ఆఫీషియో సభ్యులుగా గుర్తించాలని కోరుతున్నారని, వారు జిల్లాపరిషత్తులో ఆహోదాలో వున్నారని, రాష్ట్ర ప్రభుత్వం, గతంలో కార్పొరేషన్‌కు తెలియపర్చింది.

రాష్ట్ర ప్రభుత్వం, వారి అభ్యర్థనను పురస్కరించుకొని, వారు కార్పొరేషన్ వ్యవహారాలతో నిత్య సంబంధం కలిగివుండే విధంగా వారినిఎక్స్ ఆఫీషియో సభ్యులుగా యేర్పాటు చేయడానికి వీలుగా కార్పొరేషన్ చట్టాన్ని సవరించాలని నిర్ణయించింది.

రాష్ట్ర శాసన సభ, పార్లమెంటు సమావేశంలో కార్పొరేషన్ చట్టం సవరణ బిల్లు ప్రతిపాదించబడవచ్చునని భావిస్తున్నారు.

ఖాంగ్‌ఖే సందర్శనకు బ్రిటిష్, రష్యన్ రాయబారులకు అనుమతి నిరాకరణ?

లండన్ జూన్ 6

పాథెట్ లావో కేంద్ర కార్యాలయం ఖాంగ్ ఖే నగరాన్ని సందర్శించడానికి లావోస్‌లో బ్రిటిష్, రష్యన్ రాయబారులకు పాథెట్ లావో నాయకులు ఇంతవరకు అనుమతించక పోవడం అత్యంత దురదృష్టకరమని బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ కార్యాలయం పేర్కొన్నది ప్రకటించింది.

గత గురువారం బ్రిటిష్, రష్యన్ రాయబారులు చేసిన విజ్ఞప్తికి పాథెట్ లావో నాయకులు ఇప్పటి వరకూ జవాబు లేకుండా శలవిచ్చారని ఆశించినట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నిన్న పాథెట్ లావో నాయకులకు లాంఛనప్రాయంగా ఒక నోటీసు పంపించింది.

బ్రిటిష్ రష్యన్ రాయబారులు ఖాంగ్ ఖే పర్యటన మొదటి వర్తమానం, ఖాంగ్ ఖే అందిన్లు తెలుసుకోవలసిందని బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యాలయం ప్రతినిధి పేర్కొన్నట్లు వెల్లడించారు.

ఈజిప్ట్-సిరియా-ఇరాక్ సమాఖ్య

నిర్మాణంలో సంక్షోభం

డమాస్కస్, జూన్ 6

ఈజిప్ట్-సిరియా-ఇరాక్ సమాఖ్య నిర్మాణం సంక్షోభంలో చిక్కుకుందని సిరియా ప్రధాని సాదెల్ అబ్దుల్ సత్తార్ నేడు తెలిపారు.

ఈ మూడు దేశాలకు కలిసి ఒక బిమాల్యుగానీ స్వాయిచేయాలన్న ఒప్పందం పై ఏప్రిల్ 17వ తేదీన కైరోలో సంతకాలు జరిగాయి. అది జరిగిన కొద్ది రోజులకే, అందుకు భంగకరమయిన పరిణామాలు ప్రారంభమయ్యాయి.

ఈ మూడు దేశాల మధ్య విభేదాలు అన్నాయన్న విషయాన్ని బిత్తర్ నేడు తొలిసారిగా ఒప్పుకున్నారు. ఈ సంక్షోభాన్ని తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

అబ్దుల్ సలాం ఆరిఫ్ ప్రధాని అహ్మద్ బెన్ బెల్లా మధ్యవర్తిత్వం ఉపయోగకరంగా ఉండి, ఫెడరేషన్ నిర్మాణాన్ని సాధించగలదని బిత్తర్ అన్నారు.

సిరియా సైనిక ప్రతినిధివర్గ మొకటిని ప్రస్తుతం ఇరాక్ రాజధాని బాగ్దాద్ సందర్శిస్తూంది. ఇతర అరబ్బు దేశాల రాజధాని నగరాలకు కూడా సిరియా సైనిక ప్రతినిధివర్గాలు వెళ్ళనున్నాయి. ఈజిప్ట్-సిరియా-ఇరాక్ సమాఖ్య నిర్మాణం విషయంలో ఏర్పడిన సంక్షోభాన్ని తొలగించే ప్రయత్నాలలో ఇరాక్ భాగమవ్వ అనుకుంటున్నారు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన 200 మంది పి. యస్. పి. కార్యకర్తలు రాష్ట్ర కార్యకర్తల్వంలోవున్న విభేదాల వల్ల తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా లిచ్చారు.

ఒరిస్సా, బెంగాల్‌లలో ఆహారకొరత

కేంద్ర మంత్రివర్గంలో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 6

ఒరిస్సా నుండి బెంగాల్‌కు బియ్యాన్ని తరలించకుండా ఒరిస్సా ప్రభుత్వం విధించిన నిబంధనలను ప్రస్తుతానికి సడలించ నక్కరలేదని నేడు సమావేశమయిన కేంద్రమంత్రి వర్గం నిర్ణయించింది.

ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాలు రెండూ తూర్పు ఆహార మండలంలో కలిసి ఉంటున్నాయి.

నేటి సమావేశంలో దేశం ఎదుర్కొంటున్న ఆహారకొరతను గురించి, ప్రత్యేకంగా ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాల పరిస్థితినిగురించి మంత్రివర్గం చర్చలు జరిపింది.

ఈ వేళ మధ్యాహ్నం ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బి. పట్నాయక్ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ప్రధానమంత్రి నెహ్రూలకు దర్శనాలు జరిపారు.

ఈ సమావేశంలో కేంద్ర ఆహార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. ఎమ్ థామస్ కూడా ఉన్నారు. ప్రధాని నెహ్రూ ఆహ్వానాన్ని పురస్కరించుకొని తిరువాంకూరు కేంద్ర మంత్రివర్గ సమావేశానికి కూడా హాజరయ్యారు. కేంద్ర ఆహారశాఖా మంత్రి పాటిల్ లేనందున శ్రీ థామస్ కూడా కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్నారు.

పశ్చిమ బెంగాల్‌కు ఆహార ధాన్యాలు తరలించడానికి కుండా ఒరిస్సా ప్రభుత్వం పెట్టినట్టి నిబంధనలపై ముఖ్యంగా చర్చించారు.

ఆహార ధాన్యాల ధరల నియంత్రణ నిమిత్తం తాము మరింత నిబంధనలు పెట్టినట్లు ఒరిస్సా ప్రభుత్వం కేంద్రానికి తెలుపుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలవారంటున్నారు.

ఒరిస్సా అమలుపరిచే నిబంధనలు విధించిన ఆహారపదార్థాలను బెంగాల్‌కు రానీయకుండా అడ్డుపడుతున్నందున తమ రాష్ట్రంలో ఆహారకొరత పెరుగుతున్నదని బెంగాల్ ప్రభుత్వ వాదన. ఒరిస్సా ప్రభుత్వం తన నిబంధనలను ఎత్తివేసుకోనట్లయితే తమ రాష్ట్రంలో ఆహార లోటును తీర్చడానికి అవసరంగా 2 లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం పన్నుచేయాలని బెంగాల్ కోరింది.

ఇప్పటికే వెంటనే బెంగాల్, ఒరిస్సాలకు చెరో 20 వేల టన్నుల బియ్యాన్ని పంపడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

జూలైలో తిరిగి 30 వేల టన్నుల బియ్యాన్ని ఒరిస్సాకు పంపవచ్చునని అంటున్నారు.

దేశం మొత్తంగా చూచినట్లయితే ఆహార పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నట్లు మంత్రివర్గం భావించిందట.

వర్జీనియాలో నీగ్రోల అరెస్టు

డిన్‌విల్లీ, (వర్జీనియా) జూన్ 6

నిన్న ఇక్కడ సుమారు 1,15 మంది నీగ్రోలు నివాసాలలో నిటీ హాలులో కి ప్రవేశించిన సందర్భంలో 5 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

ఒక 16 ఏండ్ల బాలిక పోలీసును తన చేతిలో ఉన్న సుంతితో కొట్టి నందుకు అరెస్టు చేయబడింది.

నగరంలో తమకు సమాన ఉద్యోగ అవకాశాలు, హక్కులూ కల్పించాలని నీగ్రో నాయకులు నేడు కోర్టులలో అర్జీలు దాఖలు చేశారు.

విన్సిటన్ సాలెమ్, ఉత్తర కరోలినా పట్టణాలలో జాతివివక్షత చాలా కాలం తగ్గింది. ఆ పట్టణాలలోని హోటళ్ళలోనికి సినిమా థియేటర్లలోనికి నీగ్రోలకు ప్రవేశమున్నారు.

స్పార్టన్ బర్గ్, దక్షిణ కరోలినా, ప్రాంతాలలో కూడా రెస్టారెంట్లలోకి నీగ్రోలను అనుమతిస్తున్నారు.

గ్రీన్స్ బరోపిటీహోటళ్ళందు బైటాయించిన నీగ్రోలు, రాజీపోలకు భంగం కలిగిస్తున్నారని పోలీసులు చెప్పిన కొంటనే అక్కడనుండి తేదివల్ల పోయారు.

తృతీయ ప్రణాళికకు రు. 8.40 కోట్ల డాలర్ల బ్రిటిష్ సహాయం

న్యూఢిల్లీ, జూన్ 7

భారతదేశ తృతీయ ప్రణాళికకు సహాయంగా బ్రిటన్ 8 కోట్ల 40 లక్షల డాలర్లు సహాయాన్నివ్వడానికి నిశ్చయించినట్లు నిన్న నిక్కడ అధికారికంగా ప్రకటించారు.

శాంతి యాత్రికుల బృందం మాస్కోఫీర్ ఆగమనం

మరికొందరి చేరిక

మాస్కోఫీర్, జూన్ 7

ఢిల్లీ నుండి పెకింగ్‌కు వెళ్ళవలసిన శాంతి యాత్రికుల బృందం 80 మంది ప్రయాణం చేసి నిన్న నిక్కడకు చేరింది.

ఈ యాత్రిక దళ నాయకుడు శ్రీ శంకర్ రావ్ దేవ్ యీ సందర్భంగా యేర్పాటైన ఒక సభలో ప్రసంగిస్తూ భారత ప్రజా నివాసాలనీ, శాంతి యాత్ర పరిస్థితి కనుగుణంగా మారుతూ చేయబడిన పాటి స్వల్పకృషిని చేస్తున్నామని చెప్పారు.

ఇలాంటి శాంతి యాత్రలకు మేము మరొకటి కలబడ్ నుండి స్యాబా సరైనదని కోరుకుంటాం. వారు అమెరికా-స్యాబాలను ఉద్రిక్తతలు పడలించ్రి కోసం కృషి చేస్తున్నారని ఈ దళంలోని అమెరికన్ సభ్యుడు జార్జి విల్లో బి ప్రకటించారు.

కోయంబత్తూరు నుండి రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్యులు శ్రీ డాక్టర్ ఇడీతకే ఆయన నిన్న ఇక్కడకు వచ్చి శాంతిదళంతో చేరారు.

పశ్చిమ జర్మనీ మంత్రి అరెస్టుకు తూర్పు జర్మనీ వారంటు

తూర్పు బెర్లిన్, జూన్ 6

పశ్చిమ జర్మనీ మంత్రివర్గ సభ్యుడు డాక్టర్ హాన్స్ గ్లోబ్కే అరెస్టుకు తూర్పు జర్మనీ ప్రాసిక్యూటర్ జనరల్ నేడు వారంటు జారీచేశారు పశ్చిమజర్మనీ ప్రధాని కాయిన డాక్టర్ అడెనోవర్‌కి గ్లోబ్కే కుడిభుజమని అంటారు.

"నాజీహిట్లరు పరిపాలనలోగ్లోబ్కే యిరు వ్యవహారాల శాఖలో ఒక ముఖ్యాధికారిగా ఉండి, లక్షలాది యూదుల, విదేశీయుల దారుణ హత్యలకు దారితీసిన ఫాసిస్టు కిరాతక దర్యలలో ప్రముఖపాత్ర వహించినట్లుగా గట్టి ఆధారాలున్నాయి," అని తూర్పు జర్మనీలో ఉన్నదని తూర్పు జర్మనీ వార్తాసంస్థ 'ఎడిఎన్' తెలుపుతూంది.

గ్లోబ్కే పశ్చిమజర్మనీ సంకీర్ణ మంత్రి వర్గంలో ఆయన 1945 నుండి జరిగిన వ్యవహారాలశాఖ సహాయమంత్రిగా ఉండేవారు. హిట్లరు ప్రభుత్వపు కాలపు చట్టాలకు అతను సాధికార వ్యాఖ్యానం రాశారు.

నానాటి పెరుగుతున్న అవినీతి

లంచగొండితనాల ప్రమాదం

ఎదుర్కొనడానికి విశాల ప్రాతిపదికపై కమిటీ ఏర్పర్చాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ సంకల్పం

భోపాల్, జూన్ 7

రాష్ట్రంలో నానాటి విశృంఖలంగా పెరిగిపోతున్న అవినీతి, లంచగొండితనాల ప్రమాదాన్ని ఎదుర్కొనడానికిగాను మధ్యప్రదేశ్ ప్రభుత్వం విశాల ప్రాతిపదికపై ఒక కమిటీని యేర్పాటు చేయడానికి సంకల్పించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

కమిటీ పరిధి, దాని పరిశీలనాంశాలు మొదలైన వన్నీ జూన్ నెలాఖరుకల్లా తయారు చేయబడతాయి. ఇక కమిటీ కూడా పనిచేయడానికి ఏర్పాటు చేయబడవచ్చునని తెలుస్తోంది.

ఈ కమిటీలో పదిహేను మంది సభ్యులుంటారట. అయితే ఈ కమిటీలో నుండి ప్రత్యేకంది పేర్కొన దగిన అంశ మేమంటే ఈ 15 మంది సభ్యులలో 7గురు అసెంబ్లీ సభ్యులని రాష్ట్ర శాసన సభలోని అన్ని పక్షాల నాయకులకు ఈ కమిటీలో ప్రాతినిధ్యం కలిగిండబడగలదని తెలుస్తోంది.

రాష్ట్రంలో ఇంతకు ముందు ఏర్పాటు కాబడిన అవినీతి నిరోధక బోర్డు అసమర్థనీయంగా పనిచేస్తున్నదని తేలిపోయినందున, ఈ కమిటీ పైబోర్డు స్థానంలో పనిచేస్తుందట.

తన బలాన్ని బలపరచుకొనడానికి కట్టూ-మిత్రుల మాటా సహాయమును యేర్పాటుచేయడానికి ముఖ్యమంత్రి మిశ్రా ఆలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సంఘ కార్యదర్శిగా పనిచేసిన కేంద్ర ప్రణాళికా సంఘానికి ఆయుర్వేద విద్యా సలహాదారు పండిత శివశర్మ నిన్న నిక్కడ పాత్రికేయులకు చెప్పినట్లు తెలుస్తోంది.

మీ సమర్పించిన నివేదిక ప్రస్తుతం కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ పరిశీలనలోవుంది.

శ్రీ శర్మ యిక్కడనుండి పింహాళం వెళ్ళి అక్కడ స్వస్థయ బండారనాయకే సంప్రదించడానికి యేర్పడిన ఆయుర్వేద పరిశోధనాసంస్థ కార్యక్రమాలను చూస్తారు.

గత సంవత్సరమే భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ సంస్థకు ప్రారంభోత్సవం చేశారు.

ఆయుర్వేద పాఠ్య ప్రణాళిక

కేంద్రప్రభుత్వానికి సమర్పణ

మద్రాస్, జూన్ 7

మన దేశంలోని ఆయుర్వేద కళాశాలలన్నింటిలోను ప్రవేశపెట్టదగు పాఠ్యాంశాన్ని కేంద్రప్రభుత్వం నియమించిన ఒక పురుషుడు సమగ్రంగా సిద్ధంచేసి యీవారం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ విషయాన్ని సంఘ కార్యదర్శిగా పనిచేసిన కేంద్రప్రణాళికా సంఘానికి ఆయుర్వేద విద్యా సలహాదారు పండిత శివశర్మ నిన్న నిక్కడ పాత్రికేయులకు చెప్పినట్లు తెలుస్తోంది.

గత సంవత్సరమే భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ సంస్థకు ప్రారంభోత్సవం చేశారు.

చందవరం పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

నిలుపుదల

హైద్రాబాద్, జూన్ 7

చందవరం పంచాయతీ అధ్యక్షపదవినుండి శ్రీ గొంకు పెద్దబాలిమిరెడ్డి అనే ఆయనను తొలగిస్తూ, సర్వాధికారి పేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జారీ చేసిన ఉత్తర్వును, నిలుపుదల చేస్తూ, నుంచూరు జిల్లా కలెక్టర్ యీవారం ఆదేశించారు.

తమను పదవినుండి తొలగించిన విషయంపై శ్రీ బాలిమిరెడ్డి పై అధికారులకు అప్పీలు చేసుకున్నారు.

సంక్షేమ శాఖాధికారుల సమావేశం

హైద్రాబాద్, జూన్ 7

భద్రాచలం, ఎళాభజీల్లాల గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్, యితర సంక్షేమ శాఖాధికారులు, అనాథాశ్రమాల వున్నతోద్యోగులు, గత వారం యిక్కడ ఒక సమావేశం జరుపుకున్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు.

కనిపించుటలేదు

నా తల్లిగారైన ఆదిలక్ష్మమ్మగారు ది 26-5-1963 అర్ధరాత్రినుండి కనిపించుటలేదు. ఆమె వంటిపై సుమారు 80 సవరసుల బంగారం వుంది. ఆచూకీ దొరుకు అడ్రసుకు తెలిపిన తగిన పారితోషికము యివ్వబడును.

వెనుపర్తి శ్రీరామమూర్తి,
23/56, శ్రీరామభవనం,
బీ సెంటరోడ్, విజయవాడ-3

నేటినుండి మ్యాటినీతో ప్రారంభం
విజయవాడ - శేష్‌మహల్
నెల్లూరు - న్యూటాకీస్
విజయవంతముగా నడచుచున్నది
రాజమండ్రి - అశోక్‌టాకీస్
కడప - రాయల్
వాడియా బ్రదర్సువారు సమర్పించు

'మైషాదీకర్నేచలో'

ఐ. ఎస్ జోహార్, సయీదాఖాన్, దుర్గాఖోటే, రాంజేంద్రనాథ్ మొదలగు యువతీ యువకుల ప్రణయ కలాపాలను తొడికినలాడించే సన్నివేశములతో రమ్యమైన కాశ్మీర్ దృశ్యములను సంతరంగంలో చూపబడిన చిత్రం

దర్శకత్వం: రూప్ కేషోరీ
మ్యూజిక్: ఛత్రసుత్త
—పూర్ణా రిలీజ్

పొడుపుకోసం అమృతాంజన్ అట్టపెట్టెల్లో వస్తోంది

నేడు మన దేశపు ఆదాయపు రేటు కారణం తక్కువగా పొదారణంగా పరిచితమైన అమృతాంజన్ దవ్వా తయారు చేయడానికి కావలసిన టిన్‌రేకు నేడు జాతీయ అత్యవసర కారణం కేటాయింపబడినది. కాబట్టి దీనికి బదులు మేము క్రొత్త రకం పొడుపైన అట్టపెట్టెలో వాడుతున్నాము. అంతే గాకుండా సీసాలో నమ్మకమైన అమృతాంజన్ అందజేయడానికి మోసంచేయడానికి వీలులేకుండా 'అలు'కాప్ ('Alu'cap) తో సీసా సీలు చేయబడింది.

పూర్వం ఎప్పటికంటేకూడా ఇప్పుడు మీకు అమృతాంజన్ ఎక్కువ అవసరము. కండల నొప్పులు, వెలుకులు, గుండె జలుబులు, కీళ్ళ నొప్పులు, ఆరోగ్యం చెరచి నీరవసరపరిచేంగా కావలసిన ఉత్పత్తులను తగ్గించే రోగాలు నిర్మూలించడానికి సహకరిస్తుంది.

అమోఘమైనది, మిత వ్యయంతో కూడినదీ అనేక విధాల ఉపయోగపడేది.

అమృతాంజన్ అమోఘంగా పనిచేసే నొప్పుల నివారణిని మీరు కొనవచ్చు. ఇలువంటి మందులన్నిటి కంటె దీనిలో గుణావహకమైన ఔషధాలు అధిక పరిమాణాల్లో ఉంటాయి. దీనిలో ఏకమైయున్న మందులు బాధలను నివారించి వెంటనే ఉపశమనం కలిగించడానికి శరీర చర్మంలో అతి శీఘ్రంగాను లోతుగాను ప్రవేశిస్తాయి. ప్రతిసారీ మీకు ఏ నొప్పిగాను వచ్చి గింజల ఎత్తో అమృతాంజన్ కావలసి ఉంటుంది. ఇంట్లో ఇంటర్లిపాదీ ఉపయోగించి ఒక బుడ్డి నెలల తరబడి ఉపయోగపడి వస్తుంది.

అమృతాంజనము

ఆరోగ్యం ఇస్తుంది

అమృతాంజన్ లిమిటెడ్, 14/15 కేశవ పెరుమాళ్ స్ట్రీట్, మద్రాసు-7



సంపాదకవర్గం: కాటంగర్ల రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర నిర్మాణ పరిషత్ తరపున ఎడిటర్, పబ్లిషర్ అండ్ పబ్లిషర్: కాటంగర్ల రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్రముద్రణాలయం, విజయవాడ 4.